# సృష్టిలో తీయనిది

- ఆలపాటి

"ఆఖరుసారిగా అడుగుతున్నాను రమేష్! నా మాట వినవా? ఈ ఒక్కసారికి నేను చెప్పినట్లు నడుచుకోలేవా?" మధు కంఠంలో తీవ్రమైన ఆవేదన. నుదుటి మీద చిందరవందరగా పడ్డ నొక్కుల జుట్టు, ముఖాన్నంతా ఆక్రమించుకున్న స్వేదబిందువులు అతనికి ఏమాత్రం మనశ్శాంతి లేదన్న సత్యాన్ని స్పష్టంచేస్తున్నాయి. అయామ్ వెరీ సారీ మధూ! రమేష్‌గా నీ ప్రతిమాటా వినగలను; పాటించగలను కాని డాక్టర్ రమేష్‌గా నీకోరిక ప్రకారం నడుచుకోవడం నా తరం కాదు. అది నా నియమాలకే విరుద్ధం ఈ విషయంలో మాత్రం నువ్వు నన్ను క్షమించాలి ప్లీజ్... ప్రాధేయపడ్డాడు డాక్టర్ రమేష్. మధు రెచ్చిపోయాడు. ఆవేశంతో అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి.


"ఓ. కే. నీయిష్టప్రకారమే కానివ్వు. నేనూ, నాచెల్లెలూ ఏమయిపోయినా పర్వా లేదు నీకు. నీక్కావల్సింది నీనియమాలూ, వ్రతాలూ! తోటివారి జీవితాలు కాదు. మనుషుల్ని కోసేడాక్టరువి నువ్వు. మెత్తనైన మనసు, మమతల సంగతి నీ గడుసు గుండెకిలా తెలుస్తుంది? వస్తా. [illegible] ఒక్క ఉదుటున లేచి పెద్దపెద్ద అంగ లేసుకుంటూ హాస్పిటలు కాంపౌండు దాటి వెళ్ళాడు మధు.

మధు వెళ్ళినవైపే చూస్తూ జీవంలేని రాతిబొమ్మలా కూర్చుండిపోయాడు డాక్టర్ రమేష్. అతని మనసంతా ఎం[illegible] అయిపోయింది ప్రాణమిత్రుడైన మధు తననలా అపార్థం చేసుకుని వెళ్ళిపోవడంతో బాధగా మూలిగింది అతని హృదయం.

ఇంతలో అతనికి కర్తవ్యం గుర్తుకొచ్చింది. లేచి రూము బయటకొచ్చి చూచాడు — క్యూలో దాదాపు పదిమంది పేషెంట్లున్నారు. గదితల్పుతున్న [illegible]నెలాగో నిగ్రహించుకుంటూ ఆ పదిమందినీ చూచి పంపించాడు.

వాష్ బేసిన్‌లో చేతులు కడుక్కుని నర్సు యిచ్చిన టవల్‌తో తుడుచుకున్నాడు మళ్ళీవచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

అతని మనసు మనసులో లేదు. [illegible] నిండా పరిపరి ఆలోచనలు: సమ[illegible]



దొరకని ప్రశ్నలు.. మధుతో తన పరిచయం, సాన్నిహిత్యం యివ్వాళ్టివి కావు. ఇరవై ఏళ్ళ అనుబంధం అది! ఊహ తెలిసినప్పట్నుండీ ఇద్దరూ ఎంతో చనువుగా వుండేవారు. ప్రక్క-ప్రక్క యిండ్లలో పెరిగి కలిసిమెలిసి చదువుకున్నారు. పి. యు. సి. వరకూ యిద్దరూ ప్రాణానికి ప్రాణంగా పెరిగినా, ఆతర్వాత ఐదారు సంవత్సరాలు విడిపోయ్యారు.

మధు యింజినీరింగు చదవడానికి మణిపాల్ వెళ్ళాడు. రమేష్ తిరుపతిలో ఎం. బి. బి. ఎస్‌లో చేరాడు.

కాని అదృష్టం! చదువులు పూర్తికాగానే యిద్దరికీ ఒకే చోట వుద్యోగాలొచ్చాయి. ఆరోజు తను ఎంత సంతోషించాడో! మధుగూడా తనకంటే ఎక్కువగా సంతోషించాడు. రోజూ అయిదు గంటలుకల్లా ఆఫీసు పని ముగించుకుని హాస్పి

టలు కొట్టేసేవాడు మధు. పేషెంట్లని చూశాక, డ్యూటీలోంచి బయటపడి, రమేష్ మధుతోపాటు అలా బీచికో, పార్కుకో మరెక్కడికో వెళ్ళేవాడు. అలా ఆరుమాసాలు గడిచిపోయాయి అనాయాసంగా. టైముకు రెక్కలుంటాయన్న ఆంగ్లకవి వాక్యం నిజమనిపించింది ఆ ప్రాణమిత్రులకి.. అంత త్వరగా కాలం ఎలా దొర్లిందో అర్థం కాలేదు కాని, ఉదయం జరిగిన సంఘటన వాళ్ళ స్నేహబంధానికి సవాలుగా తయారయింది..

ఆలోచనలతో రమేష్ బుర్ర వేడెక్కించి తననీ గడుసుగుండెట? మధు ఎలా అనగలిగాడు ఆ మాట? పి.యు.సి. చదివేప్పుడుగూడా తను గోళ్ళు తీసుకుంటూ పొరపాటున వేలు కోసుకుంటే 'ఒరేయ్! రమేష్! బ్లేడుతో గోళ్ళు తీసుకోవటం చేతకాని వాడివి, రేపు డాక్టరువై ఆపరేషన్లు ఎలా చేస్తావురా బాబూ!' అని ఎగతాళి పట్టించేవాడు. మెడిసిన్‌లో చేరాక మాత్రం తను చిన్నచిన్న విషయాలకు సైతం అలిగి కన్నీళ్ళు కారిస్తే, 'లాభం లేదు బ్రదర్! నువ్వు డాక్టరు వృత్తికి పనికిరావు. చీమ చిటుక్కుమంటే బాధ పడే వాడివి; నువ్వు డాక్టరు వేమవుతావ్? కాస్త కఠినంగా తయారు కావాలోయ్...' అని జోక్సు కట్ చేసి తన బాధను మరిపించేవాడు. అలాంటి మధు-తన ప్రియమైన మధు - ఉదయం అంత కఠోరంగా ఎలా మారాడు? ఎలా మాట్లాడాడు?

గడియారం బద్ధకంగా అయిదు గంటలు కొట్టింది. స్టెతస్కోపు తీసి టేబిలు మీద పెట్టి బాత్‌రూంలోకి నడిచాడు డాక్టర్. శుభ్రంగా మొహం కడుక్కొని అప్పుడే వచ్చిన వేడివేడి కాఫీ తాగాడు. మనసు కొంచెం రిఫ్రెష్ అయినట్లనిపించింది. మెల్లగా బయటకు నడిచాడు. అతనికి తెలీకుండానే కాళ్ళు అలవాటుగా బీచికేసి నడిచాయి. సగం దూరం వెళ్ళాక రమేష్ తన పొరపాటు తెలుసుకున్నాడు. ఆరోజు వంటరిగా బీచికి వెళ్ళవలసి రావడం, ఆరునెలలుగానున్న అలవాటును మార్చుకోవడం అతని మనసును చిత్రమయిన వేదనకు గురి చేశాయి.

అలాగే బాధపడుతూ, బీచిలో ఓమూల అంతగా జనసంచారం లేనిచోట కూర్చున్నాడు. అప్పుడే సూర్యుడు అస్తాచలంకేసి తిరుగుముఖం పట్టాడు. సంజకాంతులు పలువేపులా క్రమ్ముకోసాగాయి. మసక చీకట్లలో బీచి ఎంతో మనోహరంగా వుంది. ఉవ్వెత్తున కెరటాలు లేస్తున్న సముద్రంమీదనుండి రివ్వున వీస్తున్న చల్లగాలి తాకిడికి రమేష్ మనసు కొంచెం కుదుటపడింది. తెల్లని యిసుకను పిడికిళ్ళతో తీసి గాలిలో ధారగా వదలసాగాడు. ఎంతవద్దనుకున్నా ఉదయం జరిగిన సంఘటన అతని కళ్ళముందు లీలగా కదిలింది...

డాక్టర్ రమేష్ ఓ.పి. అటెండ్ చేస్తున్నాడు. ఇంతలో అటెండర్ వచ్చి "మీకోసం ఎవరో వచ్చారు సార్... అర్జంటుగా మాట్లాడాలట" అని చెప్పాడు.

రోగిని పరిశీలిస్తున్న డాక్టరు రమేష్ వచ్చింది ఎవరై వుంటారా అని ఆలోచించేతలోనే స్ప్రింగ్ డోరు నెట్టుకుంటూ

మధు వచ్చాడు– "ఎక్స్క్యూజ్ మీ డాక్టర్" అంటూ. "హారినీ! మధూ! ఎవరో అనుకున్నాను. జస్ట్ వెయిట్, పేషంటును పంపించి వస్తాను. అలా కూర్చో" అని తన ప్రయివేటు రూము చూపించాడు. మధు వెళ్ళి అక్కడవున్న కుర్చీలో కూర్చున్నాడు.

"ఏమిటి మధూ అంత అర్జంటు!" అన్నాడు రమేష్ వస్తూనే మధుకెదురుగా కుర్చీ లాక్కుంటూ.

"అవును రమేష్ అర్జంటే.. నీతో కొంచెం పనుండి వచ్చాను మరి నన్ను డిసప్పాయింటు చేయవుగదూ!" ఎన్నడూ లేనిది మధు అలా వినయంగా మాట్లాడటం చూసి ఆశ్చర్యపోయాడు రమేష్.

"ఏమిట్రా మధూ? నిన్ను నేను డిసప్పాయింట్ చేయడమేమిటి? నీకేమన్నా మతిపోయిందా ఏమిటి? నీకోసం నేను చెయ్యలేనిదేముంది?" నవ్వుతూ అన్నాడు రమేష్.

"అలాకాదు డాక్టర్.. నేను చెప్పబోయేది చాలా జాగ్రత్తగా వినాలి నువ్వు. అంతా విని అప్పుడు చెయ్యాలి సహాయం"

రోజూవుండే చలాకీతనం లేదు మధు మాటల్లో "ఓ.కే అలాగే . త్వరగా చెప్పు" అన్నాడు రమేష్ కుర్చీ మరింత దగ్గరగా లాక్కుని, అతని చెవులు కాషస్‌గా వున్నాయి, మధు మాటలు వినేందుకు.

"నా చెల్లెలు వాసంతి గుర్తుందిగదూ నీకు?" అన్నాడు మధు ఉన్నట్లుండి.

"ఇది మరీ చచ్చు ప్రశ్న. వాసంతిని



సిటీబస్సులో టిక్కెట్లిస్తున్న కండక్టరు ఒక చిన్న కుర్రనాడిదగ్గరికి వచ్చి ఆగిపోయాడు. ఆ చిన్నపిల్లవాడు తన సీటుకింద దేనికోసమో వెతుకుతూవున్నాడు. ముఖమంతా పాలిపోయి కళ్ళు వాచిపోయాయి ఏడ్చి ఏడ్చి. 'ఏంజరిగింది బాబూ' అని అడిగాడు కండక్టరు. 'నాదగ్గరున్న ఒక్కరూపాయి యెక్కడో పడిపోయింది' అన్నాడు బాబు. కండక్టరు మనసుకరిగి నీరైపోయి, బాబుకి ఉచితంగా ఒక టిక్కెట్టిచ్చాడు. చిన్నిచిన్ని చేతుల్తో కన్నీళ్ళు తుడుచుకుంటూ చిట్టిబాబు 'మరి నా మిగతా చిల్లరో!' అంటూ చెయిచాపాడు.

నేను మర్చిపోవడమేమిట్రా? వెధవ సస్పెన్సుతో చంపక, చప్పున అసలు విషయం చెప్పరా బాబూ" అన్నాడు రమేష్ అసహనంగా.

"ఆ వాసంతికే యిప్పుడు పెద్దప్రమాదం వచ్చిపడింది. నిన్నటినుండీ ఒకటే వాంతులు..."

"అలాగా.. ఇప్పుడెలావుంది.. ఎక్క-

ఉంది?" మధుమాటల్ని మధ్యలోనే ఆపి ప్రశ్నలవర్షం కురిపించాడు రమేష్.

"ఇక్కడేవుంది" అన్నాడు మధు తాపీగా.

"అయితే పద . వెంటనే వాసంతికి ట్రీట్‌మెంటు యిస్తాను నేను" అన్నాడు రమేష్ గబగబ లేచి నిలబడి.

"తొందరపడకు రమేష్! వాసంతి జబ్బును నువ్వు నయంచెయ్యలేవని నా భయం" అన్నాడు అదే తగ్గుస్వరంలో.

"జబ్బేమిటో నన్ను చూడనివ్వకా, అసలు సంగతి తెలియకుండానే అంత నిరుత్సాహపడడం దేనికి?" అన్నాడు రమేష్ కూర్చుంటూ.

"రమేష్... అసలు సంగతి తెలుసుకున్నాను గనుకనే నిరుత్సాహపడుతున్నాను నేను".

"అంటే... డాక్టరుకంటే నీ తెలివే గొప్పదన్నమాట!"

"అదికాదురా... వాసంతికిప్పుడు మూడోనెల." రమేష్ నెత్తిన పిడుగు పడింది. నమ్మలేనట్లుగా చూశాడు.

"వాసంతి చాలా అమాయకురాలు రమేష్... తెల్లనివన్నీ పాలనుకునే స్వభావం. వయసుతో మనిషి పెరిగిందిగానీ, మనసు పెరగలేదు. ఈకాలం లోకంపోకడలు అసలే ఎరుగదు. చిన్నప్పటినుంచీ దానికి సంగీతమంటే ప్రాణం. ఆమధ్య ఎవరో భాగవతారు మనవూళ్ళో సంగీత శిక్షణా కేంద్రంపెట్టాడట. అమ్మానాన్నలనెలాగో ఒప్పించి వాసంతి సంగీతం నేర్చుకోసాగింది. సంగీతం సంగతి దేవుడెరుగు, ఆభాగవతారు వాసంతిని మభ్యపెట్టి మోసం చేశాడు. గురువుగారంటే భక్తితో, సంగీతమంటే శ్రద్ధతో గ్రుడ్డిగా ప్రవర్తించిన వాసంతి కాలుజారింది... ఇదంతా తెలియవచ్చి ఎలాగైనా ఆమె వల్ల వంశానికి మచ్చరాకుండా చూడమని నాలుగు రోజులక్రితం ఉత్తరంవ్రాసి, దాన్ని ఇక్కడికే పంపించారు నాన్నగారు..." ఆగాడు మధు.

కథ వింటున్నట్లుగా విన్నాడు రమేష్. మధు ఆగేసరికి ఉలిక్కిపడ్డాడు.

"అరెరే... ఎంత మోసం జరిగింది. బ్రూట్.. ఆభాగవతారు నేంచేసినా పాపం లేదు" అన్నాడు కోపంగా.

"భాగవతారుగారు సంగీతకేంద్రంతో సహా మనవూరి సరిహద్దుల్నిదాటి పత్తా లేకుండా పారిపొయ్యాడురా. సరేలే... వాసంతి విషయమేం చేద్దామంటావు?" అన్నాడు మధు మెల్లగా.

"అంటే?" తికమకపడ్డాడు రమేష్.

"అంటే... ఏముంది? ఈ ముసలితనంలో అమ్మానాన్న లేమైపోతారో ఆలోచించు.. పోతే, వాసంతికి పెళ్ళయేదెలా? ఇప్పటికే ఇరవైఏళ్ళు నిండాయిదానికి.. కాబట్టి ఆమచ్చను తొలగించుకుంటే బెటర్ గదూ?" అన్నాడు మధు రమేష్‌ని పరిశీలనగా చూస్తూ.

"వాట్‌డుయు మీన్‌బై దట్?" రమేష్ గొంతు మారింది.

"రమేష్! నువ్వు డాక్టరువి. అంతా తెలిసి అలా అమాయకం నటిస్తావేరా? వాసంతిని రక్షించే భారం నీదే.. నెలరోజుల్లో ఆమె మామూలు మనిషిగా తిరిగి పోవాలి మనవూరికి . అర్థమైంది కదరా?" నీళ్ళు నిండిన కళ్ళతో ప్రాధేయపూర్వకంగా అన్నాడు మధు. రమేష్ మొహం తిప్పుకున్నాడు.

"సారీ! మధూ! నేనలాంటి నీచమయిన పనులు చేయలేను. నేను మెడిసిన్ చదివింది గర్భంలో శిశువుల్ని మాయం చెయ్యడానికి కాదు. మానవకళ్యాణానికి." అనుకోకుండానే రమేష్ గొంతు కరగ్గా తయారయింది

"రమేష్ యూసిల్లీ... మన స్నేహం కోసమైనా నువ్వీ ఉపకారం చెయ్యరా! నీకు తెలుసు - వాసంతి చాలా డెలికేట్.. అది ఏ సైనేడునో ఆశ్రయించిందంటే .." ఆ తర్వాత మధు వెక్కిళ్ళే వినబడ్డాయి. రమేష్ చలించిపోయాడు. "క్షమించు మధూ! నీ మనస్సు నొప్పించడం నా అభిమతం కాదు. మన పవిత్ర స్నేహంకోసం నేనెలాంటి త్యాగాలైనా చేస్తాను. కాని, కాని, ఇలాంటి అసహ్యపు పనులకు నేను పాపిసను కాలేను" అన్నాడు రమేష్ మధు. కన్నీళ్ళు తుడుస్తూ

ఉన్నట్టుండి అక్కడ వాతావరణం మారిపోయింది. ప్రాణస్నేహితుల మధ్య ఎక్కడలేని గంభీరత చోటు చేసుకుంది

వివాదరహితమైన జీవితాని కలవాటు పడిన రమేష్ స్నేహితుని కోపం తప్ప ఏమీ మాట కాదనలేక పోయాడు ..

వడివడిగా పరుగెత్తుతున్న అడుగుల సవ్వడికి రమేష్ ఆలోచనలు చెల్లాచెదరయ్యాయి. వెనుదిరిగి చూచాడు. పీడలాగా ఎవరో పరుగెత్తడం కనిపించింది. ఆ చీకట్లో ఏమీ చూడలేక పోయాడు రమేష్ తనూ లేచి అటుకేసి పరుగెత్తాడు.

* * *

ఆ రోజు హాస్పిటల్‌కు పోలేదు రమేష్. లీవుపెట్టి యింట్లోనే వున్నాడు. ఇంతలో దూరంగా మధు రావడం చూచి సంతోషించాడు.

"రమేష్! నేను జీవితంలో ఓడిపోయానురా! నీకేకాదు, భగవంతుడికిగూడా నామీద దయలేదు..." అన్నాడు మధు ఏడుస్తూనే.

"ఏం? ఏమయింది?"

"ఇంకా ఏంకావాలిరా? నా చిన్నారి చెల్లెలు వాసంతి ఆత్మహత్య చేసుకుంది. ఆరోజు నీతో వాదించి ఇంటికి వెళ్ళే సరికి లెటరు వ్రాసిపెట్టి వెళ్ళిపోయింది. నువ్వు మొండి వెధవ్వి కడుకనే బంగారంలాంటి నా చెల్లెల్ని పొట్టన పెట్టుకున్నావు."

మధుమాటలు విని పగలబడి నవ్వసాగాడు రమేష్. "రమేష్! నీకు పిచ్చెక్కలేదుకదా? నా చెల్లెలు చచ్చిపోయిందంటే, నీకు నవ్వెలా వస్తుంది? నీకసలు హృదయముందా? లేదా? రాక్షసుడా! నిన్ను ప్రాణమిత్రుడిగా నమ్ముకోవడం నాదే బుద్ధితక్కువ, ఛీ.. ఛీ" కోపంతో ఊగిపోయాడు మధు.

"చూడు మధూ! నేనిప్పుడెంతో సంతోషంగా వున్నాను అనవసరంగా నా సంతోషాన్ని పాడుచెయ్యకు. నేను కాబోతున్న పెళ్ళికొడుకును నా.. ఇదిగో శుభలేఖ" అంటూ ఓ కవరందించాడు రమేష్.

"ఛీ, గోముఖ వ్యాఘ్రానివినీవు. నీ మోసాలు తెలియక నీ వలలో పడ్డ ఆ అమాయకురాలెవరో పాపం ..' అంటూనే కవరు తెరిచి చూచాడు మధు. అంతే! అతని నోరు మూతబడింది.

"ఆగిపోయావేం మధూ! అష్టోత్తరం పూర్తయిందా?" అన్నాడు రమేష్ అప్పుడే అటుగా వచ్చిన వాసంతికేసి చూసి నవ్వుతూ.

"నన్ను... క్షమించు. రమేష్" అన్నాడు మధు శుభలేఖనూ, తన చెల్లెలు వాసంతినీ మార్చి మార్చి చూస్తూ. అతని గొంతు పెగలడంలేదు.

రమేష్ ఔన్నత్యానికి, స్నేహశీలతకి ఉక్కిరి బిక్కిరయ్యాడు మధు. అతని కళ్ళల్లో ఆనంద బాష్పాలు! అంతరంగంలో అనంత స్నేహ తరంగాలు!!

